విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 14, ఆగస్టు 2025

రామకృష్ణకు రాఖీ కట్టిన సీపీఐ సర్పంచ్

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : రాఖీ పండుగను పురస్కరించుకుని దండువారి పల్లి గ్రామ సీపీఐ సర్పంచ్ బండి రేణుకమ్మ బుధవారం సీపీఐ జిల్లా మహాసభల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణకు రాఖీ కట్టి అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని చాటారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సోదర సోదరీమణుల బంధం ఎంత విలువైనదోనని ఆయన గుర్తు చేశారు. భారతీయ సంస్కృతిలో ఉన్న బంధాలు, ఆచారాలు రాజకీయ వేదికలకూ చక్కగా ప్రాధాన్యం కలిగిస్తున్నారు. సోదరా భావంతో పార్టీని బలోపేతానికి కృషి చేయాలని రామకృష్ణ మహిళలకు పిలుపునిచ్చారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ

విశాలాంధ్ర-గుంతకల్లు: పదో తరగతి ఆపై చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు నాక్ ద్వారా ఉపాధి అవకాశాలు ఉంటాయని, నాక్ సెంటర్ ఇంచార్జ్ ఎస్.సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సెంటర్ సంయుక్తంగా స్కిల్ హబ్‌లను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పదో తరగతి ఆపై చదువు కున్న నిరుద్యోగ యువతీ యువకులకు, ల్యాండ్ సర్వేర్, అసిస్టెంట్ ప్లంబర్ జనరల్, ఎలక్ట్రీషియన్ తదితర కోర్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. 45రోజుల శిక్షణ కాలం తర్వాత 18 నుండి 35వేల వరకు వేతనం వచ్చే ఉద్యోగాలను చూపించబడుతుందన్నారు. ఇప్పటికే తరగతులు ప్రారంభమయ్యాయని ఎలక్ట్రీషియన్ కోర్స్ కు ఇంకా వారం రోజులు వ్యవధి ఉన్నదని ఆసక్తి ఉన్న విద్యార్థులు గుంతకల్లు పట్టణంలో స్థానికంగా నిర్వహిస్తున్న నాక్ సెంటర్ పి డబ్ల్యూ ఆఫీస్ పక్కన, గుత్తి రోడ్డు అడ్రస్ కొచ్చి సంప్రదించాలని ఆయన నిరుద్యోగ యువతకు తెలిపారు. ఈ కోర్సుకు 16 సంవత్సరాల నుండి 45 లోపల ఉండాలని, శిక్షణ తీసుకొని సర్టిఫికెట్ ఉండగానే 15నుండి నెలరోజుల లోపు ఉపాధి కల్పించడం గ్యారెంటీ అన్నారు. ఆసక్తి ఉన్నవారు సెల్ నెంబర్ 7013858450, 8096763970 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఉచిత కంటి చికిత్స శిబిరం

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణంలోని భావసార క్షత్రియ కళ్యాణ మండపంలో ఈ నెల 17వ తేదీన ఆదివారం స్థానిక లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స మెగా శిబిరం నిర్వహిస్తున్నట్లు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రఖ్యాతి చెందిన అత్యాధునిక నిపుణులు కలిగిన బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారు పరిశీలించగలరని తెలిపారు. కంటి జబ్బు కలిగిన వారందరూ శిబిరంలో పాల్గొని కళ్ళను పరిశీలించుకోవాలని ఆయన కోరారు. నిపుణుల పరిశీలనలో ఆపరేషనుకు ఎంపికైన వారిని అదే రోజున ఉచితముగా ఆసుపత్రికి చెందిన బస్సులో తీసుకొనిపోయి ఆపరేషన్ తదనంతరం తిరిగి పామిడికి చేర్చగలరని ఆయన పేర్కొన్నారు. శిబిరంలో పాల్గొన్నవారు ఆధార్ కార్డు రెండు పాస్ ఫోటోలు తీసుకొని రావాలని, తల స్నానం చేసి, శుభ్రమైన దుస్తులు ధరించి మాస్క్ వేసుకొని వచ్చి పాల్గొనాలని తెలిపారు. భోజన వసతి సౌకర్యములో ఆసుపత్రి వారే సమకూర్చదనని తెలిపారు.

జగన్ పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: నేడు అనంతపురంలో ఇంద్రప్రస్థ జిఎంఆర్ గ్రౌండ్స్ శ్రీనగర్ కాలనీ నందు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు వై.ప్రణయ్ రెడ్డి వివాహానికి వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్నారని వైసీపీ ఎస్సీ ఎస్టీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు వి.గోవింద నాయక్ తెలిపారు బుధవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైయస్ జగన్ నూతన వధువు వధూవరులన ఆశీర్వదించడానికి వస్తున్నారని పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని వి.గోవింద నాయక్ తెలిపారు.

జననీ సురక్షే లక్ష్యం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జననీ సురక్షే ప్రభుత్వ లక్ష్యమని బొమ్మనహాళ్ పీహెచ్సీ ఇన్చార్జి వైద్యాధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. స్థానిక పీహెచ్సీలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో గర్భిణులకు పరీక్షించారు. వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. తల్లీబిడ్డ ఆరోగ్యం కోసం పౌష్టికాహారం అవశ్యతను వివరించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తప్పకుండా తాగించాలని సూచించారు. ఇలా చేయడం వల్ల పుట్టిన పిల్లలల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి గర్భిణీ ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. గర్భిణుల్లో రక్తహీనత ఏర్పడితే ప్రసవంలో ఇబ్బందిపడే ప్రమాదం ఉందన్నారు. ఆరోగ్య సూత్రాలు వివరించారు. బీపీ పెరిగితే ఫిట్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. హిమోగ్లోబిన్ 10శాతం కంటే ఎక్కువగా ఉండాలని, బీపీ 120లోపు ఉండాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవం తల్లీబిడ్డకు క్షేమమని అన్నారు.

పంద్రాగస్టు వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో ఈనెల 15న జరిగే 79వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఏ.ఆర్. ఏ ఎస్ పి ఇలియాజ్ బాషా,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్‌తో కలిసి అనంతపురం పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పనులను పరిశీలించారు. తొలుత పోలీసు కవాతు తదితర రిహార్సల్స్‌లో పాల్గొన్నారు. మైదానంలో ఇప్పటివరకు జరుగుతున్న పనుల గురించి అధికారుల ద్వారా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు శుక్రవారం ఉదయం 9 -02 గంటలకు మన జిల్లా వాసి అయిన రాష్ట్ర ఆర్థిక ,ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రివర్యులు గౌరవ మాన్యశ్రీ పయ్యావుల కేశవ్ పాల్గొని జాతీయ పతాకా విష్కరణ గావిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఇన్చార్జ్ కలెక్టర్ కోరారు. ఈ నేపథ్యంలో వేడుకలకు సంబంధించి పకడ్బందీగా అవసరమైన అన్ని ఏర్పాట్లను పక్కాగా రేపటిలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా దేశభక్తి ఉట్టిపడే విధంగా కార్యక్రమాల నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓ కేశవ నాయుడు, డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, మల్లికార్జున, డిఐపిఆర్ఓ బాల కొండయ్య, హౌసింగ్ పిడిశైలజ,డీఎస్ఓవెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఈ ఈ రమేష్ డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, జిల్లా వ్యవసాయఅధికారి ఉమా మహేశ్వరమ్మ, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు కన్నీరు..!

వర్షానికి తడిచి మొలకలు వచ్చిన వేరుశెనగ పంట

లక్షలో నష్ట పోయిన రైతులు..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాల్లో కోత కోసిన వేరుశెనగ పంట వర్షానికి తడిచి వేరుశెనక్కాయలు మొలకలు వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. మండలంలోని దేవగిరి క్రాస్, గోవిందవాడ, తార కాపురం తదితర గ్రామాల్లో 50 ఎకరాలపైగా కోత కోసిన వేరుశనగ పంట వర్షానికి తడిచి వేరుశెనగకాయలు మొలకలు వచ్చాయని రైతులు లబోదిబో అంటున్నారు. సుమారుగా లక్షల్లో పంట నష్టపరిహారం జరిగినట్లు వాపోయారు ఆయా గ్రామాల్లో బోరు బావుల కింద వేదశెనగ పంట సాగు చేశారు ఈసారి పంట బాగా ఉందని ఆశతో ఉన్న రైతులు పంటకోత ప్రారంభించారు. వేరుశెనగ పంట కోత కోసినప్పటినుండి వర్షాలు రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. వర్షంతో తమకు తీరని నష్టం జరిగిందని ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఈ విషయాన్ని రైతులు మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ట్రంప్ విధించిన సుంకాలను ఎత్తేయాలి

- కార్పొరేట్ సంస్థల నుండి వ్యవసాయాన్ని రక్షించాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: వ్యవసాయంలోకి కార్పొరేట్ కంపెనీలను రానీయొద్దని, ట్రంప్ విధించిన 50శాతం సుంకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. బుధవారం అనంతపురం జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో సోములదొడ్డి వద్ద ఈ రోజు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన రైతు సంఘం జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ఉచిత వాణిజ్య ఒప్పందాలను విరమించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. భారత ప్రభుత్వం సామ్రాజ్య వాద దేశాలతో చేసుకున్న అన్ని స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను పార్లమెంటులో చర్చించాలని కేంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశీయ రైతాంగ ప్రయోజనాలకు నష్టం చేసే అన్ని ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నదనే నేపంతో భారత దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువులపై 50శాతం సుంకాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిడం దుర్మార్గమన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన మహా 'క్విట్ ఇండియా' ఉద్యమం 83వ వార్షికోత్సవం సందర్భంగా, "బహుళజాతి సంస్థలు భారత్ విడిచి వెళ్లిపోవాలని, బడా కార్పొరేటు కంపెనీలు వ్యవసాయం విడిచి వెళ్లిపోవాలనే" నినాదాలతో దేశవ్యాప్తంగా మోడీ, ట్రంప్ ల బొమ్మలను దహనం చేసి నిరసన చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ ట్రంప్, మోడీ విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. మూడోసారి అధికారం చేపట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దైన మూడు నల్ల చట్టాలు రైతు ప్రయోజనాలను దెబ్బతీసే ప్రమాదకరమైన చట్టాలు ప్రకటించిందని, వ్యవసాయ మార్కెట్ చట్టాన్ని తెచ్చిందని, విదేశీ, స్వదేశీ బడా కంపెనీల ఎగుమతి, దిగుమతుల వ్యాపారుల ప్రయోజనాల కోసం జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం తీసుకు వచ్చిందని కేంద్ర ప్రభుత్వ విధానాలను దుయ్యబట్టారు. ఈ విధానాల వల్ల భవిష్యత్తులో పంటలకు మద్దతు ధరలు ప్రకటించే విధానాలను స్వస్తి పలుకుతారని, ప్రభుత్వం ఏజెన్సీల ద్వారా పంటలను కొనుగోలు చేసే అవకాశం భవిష్యత్తులో ఉండదని కార్పోరేట్ సంస్థలకు ఊడిగం చేసే పద్ధతుల్లో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో ధరల స్థిరీకరణ నిధికి నిధులు తగ్గించిందని, ఎరువుల ధరలు ముఖ్యంగా కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరిగాయని, వ్యవసాయ పరికరాల సబ్సిడీకి కోత పెట్టిందన్నారు. 10 సంవత్సరాలు పైబడిన ట్రాక్టర్లను వినియోగించ రాదని నిషేధించడం అన్యాయమన్నారు. మనకు ఇష్టం, ఉన్న లేకపోయినా పాడి, పాల ఉత్పత్తులను, కోళ్లు, కోడి మాంసం దిగుమతి చేసుకోవాలని ఆంక్షలు విధించడం సరైనది కాదని, ఈ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల నుంచి బయటికి రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ వ్యవసాయం వలన ఎక్కువగా నష్ట పోయేది, కౌలు రైతులేనని గుర్తుచేశారు. కౌలురైతులను ఆదుకోవడానికి దేశ వ్యాప్తంగా సమగ్రమైన నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా, బలవంతంగా భూసేకరణ చేసి రైతుల దగ్గర భూములను గుంజుకోవటం దుర్మార్గమన్నారు. బలవంత భూసేకరణను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభివృద్ధి చెందిన పెట్టుబడిదారు దేశాలు ఇస్తున్న సబ్సిడీలతో మన దేశానికి వ్యవసాయ ఉత్పత్తులు దిగమతి అవుతున్నాయని, దీనివల్ల మన దేశంలో వ్యవసాయ రంగం దెబ్బతింటుందని వీటిని నియంత్రించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, రైతు సంఘం నాయకులు రామాంజనేయులు, మధు, చలపతి, నాగేష్, రెడ్డప్ప, అక్కులన్న, వేణుగోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోరాడిన వారికి శతకోటి వందనాలు

విశాలాంధ్ర-గుంతకల్లు: దేశం కోసం స్వాతంత్రంలో పోరాడి తెచ్చిన వారికి నా శతకోటి వందనాలు నీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం పట్టణంలో రైల్వే గ్రౌండ్ నుండి అజంతా సర్కిల్ వరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి, గుమ్మనూరు సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలు అర్పించి దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని వారందరికీ నా శతకోటి వందనాలు అని తెలుపుతూ అన్ని కులాలను అన్ని మతాలను సమానంగా గౌరవించే ఏకైక దేశం ప్రపంచంలోనే మన భారతదేశం అని కొనియాడారు. వివిధ విద్యా సంస్థల విద్యార్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలు

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని సీఐ రాజు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను బుధవారం తనిఖీలు చేపట్టారు.ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు విజిబుల్,పోలీసింగ్ నిర్వహించారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్ల ఎవరైనా ఈవిటీజింగ్, చేసేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై వాహనదారులకుఅవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఆటో, లారీలు, బొలెరోలో టాప్ పైన కూర్చొని ప్రయాణం చేయరాదని హెచ్చరించారు. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. వాహనాల రికార్డులు కచ్చితంగా తమ వెంట ఉండాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు పలు జాగ్రత్తలు సూచనలు వాహనదారులకు చేశారు..

భారీగా చౌక బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని యుపిఎస్‌లో బుధవారం సిఐ ఈరన్న,సిఎస్‌డిటి మల్లేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరికి వచ్చిన సమాచారం తో యాడికి పోలీస్ స్టేషన్ సిఐ ఎం.ఈరన్న సిబ్బంది, రెవెన్యూ అధికారులు, పెద్ద మనుషులు అందరూ కలిసి ఈ నెల 10 వ తేది ఉదయం 04 గంటల సమయంలో యాడికి ,పెద్దపేట లింక్ రోడ్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా అక్రమంగా ఒక లారీ, ఒక లగేజ్ బొలెరో, ఆటొలో తరలిస్తున్న చౌక బియ్యం సీజ్ చేసి, వాహన డ్రైవరులు ఇచ్చిన సమాచారము మేరకు బండిమేకల బలరాముడుకు చెందిన రైస్ మిల్‌లో భారీగా చౌక బియ్యం నిల్వ ఉంచారన్న సమాచారంతో తాడిపత్రి సబ్-డివిజనల్ పోలీస్ అధికారి రోహిత్ కుమార్ చౌదరి సర్చ్ వారెంట్ తీసుకొని రెవెన్యూ అధికారులు, పెద్ద మనుషుల సమక్షంలో పెద్దపేట లింక్ రోడ్ వద్ద ఉన్న రైస్ మిల్‌లో సోదాలు నిర్వహించారన్నారు. నిల్వ చేయబడిన సుమారు 270.940 టన్నుల చౌక బియ్యంను రెవెన్యూ అధికారులు, పెద్ద మనుషుల సమక్షంలో సీజ్ చేసి రెవెన్యూ అధికారుల ద్వారా గుంతకల్ బఫర్ గోడౌన్ కు తరలించినట్లు తెలిపారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు బండిమేకల బలరాముడు,పరారీలో ఉన్నాడని మిగిలిన ముగ్గురు అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేష్ హెడ్ కానిస్టేబుల్ శివ రంగనాయకులు, సూర్యనారాయణ రామాంజనేయులు రెడ్డి పాల్గొన్నారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

- జిల్లా ప్రజలకు పోలీసుల సూచన

- జిల్లా మొత్తంగా నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాలు

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: మత్తు పదార్థాల జోలికి వెళ్లి వాటికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ప్రజలకు పోలీసులు సూచించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలలు, పాఠశాలలో "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాలు పోలీసులు బుధవారం నిర్వహించారు. ముఖ్యమైన ప్రదేశాలు, హాట్ స్పాట్‌ల వద్ద మారథాన్, వాక్ తాన్‌లు చేపట్టారు. ఈసందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసులు నిర్వహించిన కార్యక్రమాల్లో పోలీసు అధికారులు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ కొందరు మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకుంటున్నారని, సమాజంలోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే లేదా వినియోగించు వారి వివరాలను పోలీసు శాఖకు అందించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ ఎస్సై రాంబాబు సీఐ శేఖర్ రూరల్ డీఎస్పి శ్రీనివాసులు తదితరులతోపాటు ఆయా డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలు

విశాలాంధ్ర-కణేకల్లు: కణేకల్ మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణం వల్ల పంట పొలాలు నీట మునుగుతున్నాయి. మండలంలోని గరుడచేడు గ్రామంలోని సుమారు 200 ఎకరాల వేరు శెనగ పంట నీట మునిగింది. తుంబిగనూరు, నాగేపల్లి గ్రామల మధ్య గల వంక నీరు వేదవతి హగరి నది లోకి వెళ్లకుండా పంట పొలాల పై ప్రవహిస్తుండటం వల్ల వర్షం నీరు పొలాల్లో నిల్వ ఉండి పంట కుళ్ళి పోతున్నది. ప్రస్తుతం వేరుశెనగ పంట కోత దశకు చేరుకున్నది. 15-20 రోజుల వ్యవధి లో పంట చేతికి వస్తుంది అనుకున్న సమయం లో ఇలా వర్షం నీటి వల్ల మొత్తం పంట నష్ట పోవాల్సి వస్తున్నది అని రైతులు భాధ పడుతున్నారు. వ్యవసాయ అధికారులు, కుటమి ప్రభుత్వం స్పందించి నీట మునిగిన పంట రైతులను ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వ్యవసాయ, కార్మిక రంగంపై దెబ్బ..!

విశాలాంధ్ర - శింగనమల : వ్యవసాయరంగం కార్మిక రంగంపై కోలుకోలేని దెబ్బ నుండి కాపాడుకుందాం అని భారత ఆంక్షలు విధిస్తున్నారని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏపి రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షత వహించగా ముఖ్యఅథితులుగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్, జిల్లా రైతు కూలీ సంఘం ప్రధానకార్యదర్శి నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కూమార్, సీఐటీయు జిల్లా అధ్యక్షులు నాగమణి, పండ్లతోటల రైతుసంఘం అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా రైతు సంఘము ఉపాధ్యక్షులు వెంకటరాముడుయాదవ్, పాల్గొని మాట్లాడారు. సంయుక్తకిసాన్ మొర్చా నాయకులు, రామిరెడ్డీ, మధుయాదవ్, వెంకటరాముడు, కుళ్ళాయప్ప, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటు, మెరుపు నుండి రక్షణ పొందాలి

విశాలాంధ్ర-అనంతపురం: పిడుగుపాటు, మెరుపు నుండి రక్షణ పొందడానికి సరళమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ఏ.మలోల పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లో జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఏపిఎస్డిఎంఏ) ఆధ్వర్యంలో పిడుగుపాటు భద్రతా రథంను డిఆర్ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పిడుగుపాటు, మెరుపు నుండి రక్షణ చర్యలపై అవగాహన కల్పించేందుకు పిడుగుపాటు భద్రతా రథంను ప్రారంభించడం జరిగిందన్నారు. పిడుగుపాటు భద్రతా రథం జిల్లాలోని విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలో ఈనెల 14వ తేదీన, సింగనమల మండలంలోని ఉల్లికల్లు గ్రామంలో 15వ తేదీన, పెద్దవడుగూరు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో 16వ తేదీన, డి.హీరేహాల్ మండలంలోని దొడగట్ట గ్రామంలో 17వ తేదీన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెరుపు, పిడుగుపాటు గురించిన అపోహలు, సత్యాలు, మెరుపులు వచ్చే ముందు, పిడుగులు పడే సమయంలో, పిడుగులు పడిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, డిజాస్టర్ మేనేజ్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ భాష, కలెక్టర్ హెచ్ సెక్షన్ కార్యాలయం సిబ్బంది శ్రీనాథ్ బాబు, శ్రీ తేజ, జిలాన్ భాష, మహమ్మద్ షఫీ, పవన్ కుమార్, పురుషోత్తం, విశ్వనాథ్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

భక్తుల సేవే తమ ధ్యేయం

విశాలాంధ్ర-తాడిపత్రి: భక్తుల సేవే తమ ధ్యేయంగా సేవ చేస్తామని నూతనంగా ఎన్నికైన బుగ్గ రామలింగేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యురాలు సంగాల పార్వతి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవాదాయ ఈవో రామాంజనేయులు అధ్యక్షతన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి ఎన్నిక నిర్వహించారు. ఈ ధర్మకర్తల మండలి ఎన్నికల్లో ధర్మకర్తల మండలి సభ్యురాలుగా సంగాల పార్వతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఈవో రామాంజనేయులు చెప్పారు. ధర్మకర్తల మండలి సభ్యురాలుగా ఎన్నికైన సంగాల పార్వతి మాట్లాడుతూ పెన్నా నది ఒడ్డున వెలసిన దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ధర్మకర్తల మండలి సభ్యురాలుగా తాను ఎన్నిక అవ్వడానికి సహాయ, సహకారాలు అందించిన ఎమ్మెల్యే జెసి. అస్మిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జెసి. ప్రభాకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సూర్యమునిలకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 5 వార్డ్ ఇన్చార్జి గంతల ఆదిశేషయ్య, గంతల అశోక్ కుమార్, సంగాల శివ ప్రసాద్, రాంబాబు, యల్లప్ప, గూడూరు పెద్దన్న, బొనాల పెద్దయ్య , గండ్లూరు గుర్రప్ప, గూడూరు విశ్వనాథ, గంతల ఆనంద్ పాల్గొన్నారు.

మిట్స్ వైస్ ఛాన్సలర్‌గా సి.యువరాజ్

విశాలాంధ్ర - జేఎన్టియుఏ: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , సైన్స్ డీమ్డ్‌టు బి యూనివర్సిటీకి యాక్టింగ్ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ సి.యువరాజ్ నియమితులయ్యారు. బుధవారం అధికారిక ఉత్తర్వు జారీ చేసిన తర్వాత విశ్వవిద్యాలయ ఛాన్సలర్, వ్యవస్థాపకుడు డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి తెలిపారు. విశ్వవిద్యాలయ ప్రో-ఛాన్సలర్ శ్రీ ఎన్. ద్వారకానాథ్ ఈ నియామక ఉత్తర్వును అధికారికంగా ప్రొఫెసర్ సి.యువరాజ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ మాట్లాడుతూ యాక్టింగ్ వైస్ ఛాన్సలర్ హోదాలో ప్రొఫెసర్ సి.యువరాజ్ విశ్వవిద్యాలయం వృద్ధి, అభివృద్ధికి అవసరమైన అన్ని విద్యా, పరిపాలనా, ఆర్థిక పాలన, ఇతర వ్యూహాత్మక విషయాలను పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.

రైతులకు యూరియా సరఫరా చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో రైతులకు తగినంత యూరియాను ప్రభుత్వం సరఫరా చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు జై కిషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు లేఖ రాశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఉరవకొండలో ఓబులేసు విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందన్నారు. రైతులు ధాన్యం, వరి, మొక్కజొన్న లాంటి పంటలకు యూరియాను పైపాటుగా వాడుతారని, ఇలాంటి పరిస్థితుల్లో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తినా పంటల దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని, అలాంటి పరిస్థితి ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. యూరియా అవసరం ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ఈనెల యూరియా కోటాను పెంచాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 14, ఆగస్టు 2025

మోడీ , ట్రంపుల చిత్రపటాల దహనం

కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు చౌడప్ప యాదవ్ తనకల్లు సిపిఐ, మండల కన్వీనర్ రెడ్డప్ప, రైతు సంఘం నాయకులు శివన్న, రమణ, వేమన్న, మొలకలచెరువు మండల కన్వీనర్ అంజనప్ప ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు నిజం రెడ్డప్ప, దప్పు రమణ, ఆదినారాయణ, రామచంద్ర,అంజి,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తనకల్లు: రైతు సమస్యలపై రైతు సంఘం కమిటీ కిషన్ మోర్చా పిలుపుమేరకు క్విట్ కార్పొరేట్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో రైతు సంఘాల ఆధ్వర్యంలో మోడీ ట్రంపుల చిత్రప టాల దహన కార్యక్రమం బుధవారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ మనదేశంలో రైతులు పండించిన పంట లకు ముఖ్యంగా మత్స్యకార ఉత్పత్తులు ఆక్వా రైతుల ఎగుమ తులపై సుంకాలు పెంచడంవల్ల కొనుగోలు లేక నష్టపోవా ల్సి వస్తుందని ఆక్వా రైతులతో పాటు వ్యవసాయ ఉద్యాన రైతులను కూడా ఆదుకోవడానికి ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఏర్పాటు చేయాలన్నారు సుంకాల పెంపుతో అన్ని పరిశ్రమ లు కుదేలవుతుంటే మోడీ నోరు మెదపకపోవడం కార్పొ రేట్లకు వత్తాసు పలకడమేమన్నారు. ఈ పరిస్థితుల ప్రభావం దాదాపు 20 లక్షల కుటుంబాలపై పడుతుందని సుంకాల తగ్గింపునకు చర్చల ద్వారా పరిష్కారాన్ని చూపాలన్నారు. ఈ

ప్రత్యేక మోడల్ అభివృద్ధి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధి లోని మహమ్మదాబాద్ గ్రామంలో బుధ వారం నిర్వహించిన సింగిల్ విండో పాలవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలకు మండల ప్రజలు పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే, మాజీ మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రంలోని ప్రతి కుటుంబంపై రూ.5లక్షల అప్పుల భారం ఏపీ ప్రజలపై మోపారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూ ర రెడ్డి పేర్కొన్నారు. అమడగూరు మండలం మహమ్మదాబాద్ ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులు కమ్మల నరేష్ , డైరెక్టర్లు గా నరసింహులు, చంద్రశేఖర్‌ల ప్రమాణ స్వీకార చేయించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే పార్టీలు తగిన గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ పదవుల్లో పెద్ద పీట వేసినట్లు తెలిపారు. అందుకు ఉదాహరణ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గ సభ్యులే నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.జగన్ హయంలో అమలు చేసిన అన్ని పథకాల్లోను అవినీతి జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం పైన ఐదు లక్షల రూపాయలు దాకా అప్పులు భారాన్ని గత ముఖ్య మంత్రి మోపాడని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితులనుంచి ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్‌గా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు సుపరిపాలన అందిస్తు న్నారని తెలిపారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలి పారు. ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 98శాతం హామీలను నెరవేర్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. పుట్టపర్తి నియోజ కవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగ గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడును కోరిన వెంటనే ప్రభుత్వం స్పందించి బాబా వేడుకలను రాష్ట్ర పండు గగా గుర్తించిందన్నారు. నా ఊపిరి ఉన్నంత వరకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని మాజీ మంత్రి స్పష్టం చేశారు. పార్టీకి పనిచేసిన వారికే పదవులు కట్టబెడతా మని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మద్దతుగా నిలిచిన అభ్యర్థులను గెలిపించి మూడు పార్టీల జెండా రెపరెపలాడేలా కార్యకర్తలు సైనికుల్లా విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడిసి సిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ రెడ్డి, పత్తి చంద్రశేఖర్, రాజారెడ్డి, నాగేందర్ రెడ్డి, కుమార్ రెడ్డి, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు ఓబుసమానులు పాల్గొన్నారు.

బీసీ కాలనీకి విద్యుత్ లైట్లు వితరణ

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు పంచాయతీ పరిధిలోని కాపు చెన్నంపల్లి బీసీ కాలనీలో విద్యు త్తు లైట్లు లేక కాలనీ వాసులు పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆ గ్రామ బూత్ కన్వీనర్ యు.నాగరాజు ఆ పార్టీలోని సీని యర్ నాయకుడైన లక్ష్మీనారాయణ యాదవ్‌కు విషయం తెలపగా వెంట నే స్పందించి ఆకాలనీ వాసులకు సరిపడు వీధిలైట్లను కొనుగోలు చేయించి బుధవారం ఆ కాలనీలో అవ సరమైన స్తంభాలు అన్నిటికీ వీధిలైట్లను అమర్చారు. కాలనీ వాసులు వీధిలైట్లను వితరణ చేసి చీకటి నుండి వెలుగులోకి వచ్చేలా చేసిన లక్ష్మీ నారాయణ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

మాదకద్రవ్యం నిషేధంపై ప్రతిజ్ఞ

విశాలాంధ్ర-గుడిబండ: స్థానిక మహాత్మ జ్యోతిరావు భాపులే బాలికల కళాశాలలో ఎస్ఐ రాజకుళ్ళాయప్ప విద్యార్థినీయులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ నేటియువతరం మాదక ద్రవ్యాలకు బానిసై బంగారు భవితను నాశనం చేసుకుంటా రని అలా కాకుండా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతిజ్ఞ ఈక్రమంలో స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల కళాశాల పూర్వ విద్యార్థులు తెచ్చిన పుట్టపర్తి శ్రీ సాయిబాబా చిత్రపటాన్ని కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ కు బహుకరించారు.అధ్యాపకులు శివలింగప్ప,విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించండి

విశాలాంధ్ర - అగళి : పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారు లు సూచించారు. మండల పరిధిలోని ఆలుడీలో బుధ వారం వైద్యా సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవా లని ప్రజలకు తెలిపారు. మురికి నీటిలో దోమలు వృద్ధి చెందకుండా నివారణకు బ్లీచింగ్ పౌడర్ నూనెలను చెల్లి పాగింగ్ చేశారు. వర్షాకాలంలో ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందు నీరు నిల్వ ఉంటే లార్వా వృద్ధి చెంది దోమలు నుంచి రోగాలు ప్రబలుతాయని, వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా జ్వరాలు సోకే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరను వాడాలని ఈ సందర్భంగా ప్రజలకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బసవరాజు హెచ్ఏ సుందరయ్య ఎమ్మెల్ హెచ్పీ నవీన ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో అధ్యక్షుడుగా కె.చంద్రశేఖర్ నాయుడు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా కె.చంద్రశేఖర్ నాయుడు బుధవారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. సీఈవో బాబా ఫకృద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధ్యక్షు డితో పాటు డైరెక్టర్లుగా లక్ష్మీనాయక్, మల్లారెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం స్థానిక టీడీపీ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. క్లస్టర్ ఇంచార్జ్ దండే రవిశంకర్,మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసిలు రామాంజులు, రమణారెడ్డి, మాజీ సర్పంచులు నరసింహులు, విజయ్, రెడ్డప్ప, రవీంద్ర,నాగేంద్ర,స్టాఫ్ అసిస్టెంట్ సుమశ్రీ,అటెండర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్, సాయి నగర్, యశోద కిడ్స్ స్కూల్ ఎదురుగా, అరిగెల పోతన హాస్పిటల్ నందు ఈనెల 16వ తేదీ శనివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత గుండె వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు అరిగిన పోతన్న హాస్పిటల్ అధినేత డాక్టర్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం కిమ్స్ సవేరా హాస్పిటల్ అనంతపురం వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా జి ఆర్ బి ఎస్, బిపి, ఈసీజీ, 2 డి ఎకో చేయబడును అని తెలిపారు. గుండెనొప్పి, చాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంటగలగడం, చాతి బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాలు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలకు చక్కటి పరిష్కారం వైద్య చికిత్స ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిందిగా వారు తెలిపారు.

ధర్మవరం రైతులకు డ్రోన్

రూపంలో సాంకేతిక సహాయం

విశాలాంధ్ర - ధర్మవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను రైతుల వద్దకు చేరవే యాలనే లక్ష్యంతో ప్రారంభించిన అన్నదాత రైతు సేవా సంఘం కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు వారి సహకారంతో, ఈరోజు పట్టణంలోని మార్కెట్ యార్డులో ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఏడి లక్ష్మణ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా లు డ్రోన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ మన రాష్ట్ర మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక ఆసక్తి, మార్గదర్శకత వలన ధర్మవరం రైతులకు ఈ సౌకర్యం అందింది అని తెలిపారు. ఫార్మ్ మిషనరీ బ్యాంక్ ఆధ్వర్యంలో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సహకారంతో, డ్రాగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తయారు చేసిన ఆధునిక వ్యవసాయ డ్రోన్‌ను అన్నదాత రైతు సేవా సంఘం సభ్యులకు అందజేయడం జరిగింది అన్నారు. అనంతరం రైతుల తరఫున మంత్రి సత్య కుమార్ యాదవ్ కి,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడి లక్ష్మణ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, డ్రాగో డ్రోన్స్ కంపెనీ రేప్రజెంటివేటివ్ రవి, స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్, అన్నదాత రైతు సేవా సంఘం సభ్యులు, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బిజెపి నాయకులు శ్యామ్ రావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, సురేంద్ర నాయుడు, నరేష్, లక్ష్మీనారాయణ, నారప్ప, రవి, నాగరత్నమ్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: మండల పరిధిలోని గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు మహిళా పోలీస్ పర్వీన్ ఆధ్వర్యంలో బుధ వారం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓడి చెరువు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి ఆదేశాల మేరకు సచివాలయం మహిళా పోలీస్ విద్యార్థులకు డ్రగ్స్, బాల్యవివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, శక్తి యాప్,తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత విద్య వైపు మొగ్గు చూపాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ సమర్థనం ట్రస్ట్‌లోని దివ్యాంగులకు టిడిపి నాయకుడు లక్ష్మీనారాయణ యాదవ్ ఇటీవల ఎమ్మెల్యే బాలయ్య సతీమణి వసుంధర దేవి పుట్టిన రోజు వేడుకలలో ఆ ట్రస్ట్ లోని దివ్యాంగులకు నా వంతు దుప్పట్లు పంపిణీ చేస్తానని సభాముఖంగా తెలిపారు. దీంతో ఇచ్చిన మాట ప్రకారం దాదాపు 40మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేసి మాట నిలబెట్టుకున్నారు ఈ సందర్భముగా ఆ ట్రస్టు సభ్యులు దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేశారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర - అగళి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈనెల 15 న దేశ వ్యాప్తంగా జరుపకొంటున్న ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా బుధవారం మడకశిర పట్టణంలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా ర్యాలీ" నిర్వహించారు. మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ పురుషోత్తం, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా ,మడకశిర సింగల్ విండో ప్రెసిడెంట్ కన్నా, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పెనుకొండ: మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ కె.సుదర్శన్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాదక ద్రవ్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సుదర్శన్ మాట్లాడుతూ పిల్లలు సైబర్ క్రైమ్స్ గురించి మాట్లాడుతూ సెల్ ఫోన్‌లో వస్తున్న వేరువేరు నెంబర్లు జాగ్రత్తగా పరిశీలించి జాగ్రత్తగా ఉండవలెనని అలాగే ట్రెని ఐపిసి లోని 66ఏ, 66సి, 66 డి, 67 సెక్షన్లు వివిధ సైబర్ నేరాలకు వర్తిస్తాయి. పోర్నోగ్రఫీ, చైల్డ్ ఎక్స్‌ప్లాయిటేషన్ - అసభ్య కంటెంట్, మైనర్లపై లైంగిక వేధింపులు గురించి ఎస్ ఐ భువనేశ్వరి పిల్లలకు చైల్డ్ మ్యారేజెస్ ఫోక్స ఆక్ట్ గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ కే సుదర్శన్ అధ్యాపకులు ఎన్ మూర్తి, జనార్ధన్, ఎన్ఎస్ఎస్ పిఓలు డి.శివన్న, కే.రవికుమార్, ఎం.శ్రీలేఖ, రెడ్ రిబ్బన్ నోడల్ ఆఫీసర్ వి.జయ ప్రకాష్‌లు పాల్గొన్నారు.

వాల్మీకుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని సోమఘట్ట పంచాయతీ గ్రామంలో బుధవారం వాల్మీకుల ఆత్మీయ సమావేశం వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శ్రీ బేవనహల్లి ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాల్మీకులు ఐక్యతతో మెలగాలని, తద్వారా రాజకీయంగా ఉన్నతమైన స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోమగట్ల గ్రామ పంచాయతీ వాల్మీకి సంఘం సభ్యులు బడిగి శివప్ప,పుల్లోల రామకృష్ణ, బడిగి నరసింహప్ప, రంగప్ప, నరేంద్ర, నాగేంద్ర, దేవేంద్ర, అంజనప్ప, సదాశివ తదితరులు పాల్గొన్నారు.

బాలయ్య ఇలాఖాలో

బెల్ట్ షాపుల రోత

విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

ఎన్టీఆర్ ఆశయాలకు పాతర..

విశాలాంధ్ర - చిలమత్తూరు : హిందూపురం నియోజకవర్గం గత 40సంవ త్సరాలుగా టీడీపీ ఆవిర్భావం నుండి కంచుకోటుగా నిలిచింది. అలాంటి నియోజకవర్గానికి స్వర్గీయ నందమూరి తారక రామారావు తనయుడు ఎమ్మెల్యే బాలయ్య ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రాంతానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది, అలాంటి ఈ ప్రాంతంలో బాలయ్య ఇలాఖలో గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. ఈ తతంగంపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలంటే మద్యం షాపులలో అధికార పార్టీ నేతల నిర్వహణ ఉండ దంతో వెనుకడుగు వేస్తున్నారని విశ్వసనీయ సమాచారం, ఇదే అదునుగా క్షేత్రస్థాయిలో వందల సంఖ్యలో బెల్ట్ షాపులు నిత్యం మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి. ప్రతి గ్రామంలో రెండు మూడు బెల్ట్ షాపులు నడుస్తున్నాయంటే అతిశయోక్తి కాదు, కూటమి అధికారంలోకి రాగానే టెండర్ల ద్వారా మద్యం షాపులు ఏర్పాటు చేసింది కాకపోతే అధికార పార్టీ నేతలు సిండికేట్ గా ఏర్పడి ఇష్టారాజ్యంగా అమ్మకాలు జరుపుతూ వారి కను సన్నల్లో దుకాణాలు నడిపిస్తుండడంతో ఎక్సైజ్ వారు అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి నెలకొంది. ఇదే అదునుగా క్షేత్రస్థాయిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి ఇవి కూడా నాయకుల చేతులలోనే ఉన్నాయి. అనుమతి ఉన్న మద్యం షాపుల నుండి బాటిల్ కొనుగోలు చేసుకుని బెల్ట్ షాపులలో విక్రయాలు చేస్తున్న పరిస్థితి ఉంది. అనుమతి ఉన్న షాపుల్లో బాటిల్‌పై ఎమ్మార్పీ ధర కంటే అదనంగా రూ.20 తో అమ్మకాలు జరుపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక బెల్ట్ షాపులు అయితే ధరలు చెప్పనక్కర్లేదు, అంతేకాక అనుమతులు ఉన్న షాపు తరహాలో ఏర్పాట్లు చేసి బెల్ట్ షాపులలో విక్రయాలు సాగిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇంత జరుగుతున్న ను అధికారులు మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరు ఎక్కినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు, ముఖ్యముగా నిబంధన ప్రకారం మద్యం దుకాణాల వద్ద బాటిల్ విక్రయాల మాత్రమే జరగాలి. పర్మిట్లకు అనుమతి ఇస్తేనే అక్కడ కూర్చొని తాగే ఏర్పాటు చేయాలి. కానీ ఇవేమీ లేకపోయినా దుకాణాలు వద్ద సిట్టింగులు ఏర్పాటు చేసుకొని అమ్మకాలు జరుపుతున్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలు ఉండడంతో అధికారులు ఈ తతంగంపై పట్టించుకోని పరిస్థితి ఉందని బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇటీవల మహారాష్ట్ర మద్యం అమ్మకాలు జరిపి కొంత మంది నాయకులు అడ్డంగా బుక్కయ్యారు, అయినప్పటికీ ఈ అంశాలన్నీ ఎమ్మెల్యే బాలయ్య బాబుకు తెలుసో తెలియదో గాని బాహాటముగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి, ఈ వ్యవహారంపై ఆయన తీవ్ర స్థాయిలో స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది, మరి చూడాలి ఎమ్మెల్యే బాలయ్య రెండు రోజుల పర్యటనలో ఈ వ్యవహారం పై స్పందిస్తాడో లేదో వేచి చూడాల్సిందే.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధర్మవరంలోని ఆర్టీసీ డిపో కార్యాలయ ఆవరణ ముందు నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ నాయకులు నీళ్ల శంకరయ్య, డిపో నాయకులు మోహన్ రావు, దుర్గాప్రసాద్, నాగప్ప మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ ఎన్ఎంయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ ధర్నాను నిర్వహించడం జరిగిందని తెలిపారు. తక్షణమే పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలని, గవర్నర్ పేట రెండు డిపోకు చెందిన 4.15 ఎకరాల స్థలాన్ని సంస్థకు బద్రాయిస్తూ ప్రభుత్వ జీవోను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే చెల్లించాలని, గ్యారేజీ ఉద్యోగుల పరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్లను వెంటనే భర్తీ చేయాలని, మహిళా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులను మంజూరు చేయాలని, ఉద్యోగుల అనారోగ్య సెలవులకు పూర్తి జీతం ఇవ్వాలని, ఆర్టీసీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే దిశగా వెంటనే చర్యలు చేపట్టి న్యాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు చైర్మన్, మంజు-జాయింట్ సెక్రెటరీ, రమణప్ప వైవియన్ రెడ్డి-కోశాధికారి, కాల్ ఎం సి జి రావు, మాధవ తో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఒక్కలిగా కార్పోరేషన్‌కు సన్మానం

విశాలాంధ్ర-గుడిబండ: రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన జక్కేపల్లి లక్ష్మీనారా యణను గుడిబండ తెదేపా మం డల అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప డైరెక్టర్ ప్రకాష్, మైనార్టీ నాయకుడు షబ్బీర్ తదితరులు నూతనంగా ఎంపికైన రాష్ట్ర వక్కలిగా కార్పోరేషన్ చైర్మన్‌ను పూలు శాలువాహన సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకల్లు రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎరికల అభివృద్ధి కోసం కృషి చేస్తా

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరికల జాతి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర సెక్రటరీ నాగమణి తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు. కొత్తచెరువుకు చెందిన ఈమెకు ఆ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. తనకు రాష్ట్ర కమిటీ ఈ పదవి ఇచ్చినందుకు వారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం

విశాలాంధ్ర-బత్తలపల్లి: మండల పరిధిలోని వెంకట గారి పల్లిలో ప్రజల సమస్యలను పరిష్కరిం చేందుకు, పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం జరిగి ంది. ఈ కార్యక్రమాన్ని "మీ సమస్య మా బాధ్యత" అనే పేరుతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తెదేపా నాయకులకు, అధికారు లకు అందజేశారు. వచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించేలా చూడాలని తెదేపా నాయకులు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి, అమర్, సుబ్బారాయుడు, క్లస్టర్ రమణ, దేరంగుల ప్రతాప్, సాకే వీర, రాము, పెద్దన్న, పరేష్, రాజా తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడింది.

రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో ధర్మవరం బాల బాలికలు ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర స్థాయిలో ఈ నెల ఆగస్టు 14 తేదీ నుండి 17తేదీ వరకు కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణ ంలో జరిగే 8వ ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ ఇంటర్ డిస్టిక్స్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి అనంతపురం బాస్కెట్బాల్ బాల బాలికల జట్ల నందు బాలికల విభాగంలో ధర్మవరం పట్టణానికి జి.కిరణ్మయి, బి.నిఖ్యశ్రీ, ఎం.యశస్విని, కె.అంజన, నలుగురు బాలికలు, అలాగే బాలుర విభాగంలో, టీ.విజయ్ తరుణ్, ఆర్.లక్ష్మి నరసింహ,ఏకంగా ధర్మవరం పట్టణానికి చెందిన 6మంది మంది బాస్కెట్బాల్ క్రీడాకా రులు ఎంపిక కావడం గర్వకారణమని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ, శెట్టిపి జయ చంద్రా రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ జులై 20వ తేదీన అనంతపురం నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్ నందు వీరు ప్రతిభా చూపి, ఉమ్మడి అనంతపురం జిల్లా జట్లకు ఎంపికయ్యారు అని తెలిపారు. వీరి ఎంపిక పట్ల, ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసి యేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి, ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామి రెడ్డి, కార్య దర్శి వాయల్పాడు హిదయ తుల్లా, కోచ్ సంజయ్, వ్యాయామ ఉపా ధ్యాయులు నాగేంద్ర, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో స్థాయిలో వీరు రాణించి ధర్మవరం పట్టణమునకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు ఆకాంక్షించారు.

శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రేగాటిపల్లి రోడ్డు వద్ద గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో ఈనెల 18వ 19వ తేదీలలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మరణం హర్షవర్ధన్, డైరెక్టర్ బాలమ్ లక్ష్మీనారాయణ రెడ్డి ఓ ప్రకట నలో బుధవారం తెలిపారు. నిరుద్యోగులకు ఓ చక్కటి అవకాశాన్ని కల్పించేందుకే ఈ జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని తెలిపా రు. దాదాపు 5కంపెనీల యాజమాన్యం వారు ఈ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని ఈ జాబ్ మేళాకు డిగ్రీ లేదా బీటెక్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈనెల 11నుండి 13వ తేదీ వరకు మూడు రోజులు పాటు శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇటువంటి అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని చక్కటి ఉద్యోగంతో బంగారు భవిష్యత్తు చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా ప్రపంచ అవయవదాన దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రుషి విద్యాలయంలో ప్రపంచ అవయవదాన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల హెడ్మాస్టర్ కరణ్ స్వరూపాసింగ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాలేజీ సర్కిల్ నుండి గాంధీ బొమ్మ వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం గాంధీ కూడలి వద్ద మానవహారంలో అవయవ దానం మీద ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతిజ్ఞ చేశారు. తదుపరి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, డీన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ అవయవ దానము ద్వారా మరో జన్మనిచ్చిన వారు అవుతారని తెలిపారు. మనిషి జన్మకు సార్థకత కూడా లభిస్తుంది అని తెలిపారు. పిల్లలకు చిన్నవయసులోనే ఇటువంటి వాటి మీద అవగాహన కల్పించడం, సామాజిక సేవలో బాగా స్వాములు కావడం మంచిది అని తెలిపారు. సీఈవో రవీంద్ర, ఏవో రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 14, ఆగస్టు 2025

ఆర్‌డీటీ గ్రౌండ్లో క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లపుట్టినరోజు సందర్భంగా, మాజీ ప్రధానమంత్రి భారత్ రత్న అటల్ బిహారీ వాజ్పాయ్ గారి స్మారకార్థం "అటల్ బిహారీ వాజ్పాయ్ స్టేట్ క్రికెట్ టోర్నమెంట్ - సీజన్ 2" ఘనంగా నిర్వహించబడుతున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ 2025 ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 16 వరకు పట్టణంలోని ఆర్‌డీటీ గ్రౌండ్, ధర్మవరంలో జరగనుంది అని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే అవకాశం కేవలం శ్రీ సత్య సాయి జిల్లా క్రికెట్ క్రీడాకారులకు మాత్రమే ఉన్నదని హరీష్ బాబు స్పష్టం చేశారు. విజేత జట్టుకు రూ.1,00,000 నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.50,000 నగదు బహుమతి అందజేయబడుతుంది అని తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన జట్లు రూ.1,000 ప్రవేశ రుసుము చెల్లించి, 2025 ఆగస్టు 17 లోపు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని తెలిపారు. మన యువ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, రాష్ట్రస్థాయి గుర్తింపు పొందడానికి ఇది ఒక అద్భుతమైన వేదిక అని తెలిపారు. క్రికెట్‌ను ప్రేమించే ప్రతీ యువ క్రీడాకారుడు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలి అని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కొరకు ఆర్డిటి స్పోర్ట్స్ కోచ్ రాజశేఖర్ (9985929285) ను సంప్రదించాలని తెలిపారు.

శ్రీకృష్ణాష్టమి మహోత్సవ వేడుకలకు తరలిరండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని యాదవ వీధిలో గల శ్రీ జయ కృష్ణాష్టమి దేవస్థానంలో ఈనెల 16వ తేదీ శనివారం శ్రీ కృష్ణాష్టమి మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ జయ కృష్ణాష్టమి ఆలయ కమిటీ, భక్తాదులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం యాదవ సంఘం సభ్యులు, కుల పెద్దలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 16వ తేదీ ఉదయం ఏడున్నర గంటలకు గోపూజ అర్చన, 10:30 గంటలకు అర్చన గ్రామసభం, మధ్యాహ్నం రెండు గంటలకు ఉట్టి కార్యక్రమం ఉంటుందన్నారు. కావున శ్రీ కృష్ణాష్టమి మహోత్సవ వేడుకలకు యాదవ కుల బంధువులు కుల పెద్దలు ప్రతి సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలని తెలిపారు.

ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ



విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలోని ఎస్ కె పి డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి డి చట్టానాథన్ బుధవారం స్థానిక ఎస్కెపి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు ఉచిత నోట్ బుక్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య మాట్లాడుతూ ఈ నోట్ బుక్ పుస్తకాలను కళాశాల పూర్వ విద్యార్థి అయిన డి చట్టనాథన్ కళాశాలకు ఉచితంగా అంద చేశారు. ఆయన గత నాలుగు సంవత్సరాలుగా ఈ ఉచిత నోట్బుక్ పుస్తకాలను కళాశాలకు పంపిణీ చేస్తూ ఉన్నారునీ. ఈ కార్యక్రమాన్ని ఇంకా ఆరు సంవత్సరాలు విద్యార్థుల కొరకు ఉచితంగా పంపిణీ చేస్తారని ఆయన తెలపడం జరిగిందినీ . ఈ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల రిటైర్డ్ వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పి జనార్దన్ శాస్త్రి అదే విధంగా ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘం కన్వీనర్ ఎం జాకీర్ హుస్సేన్, డాక్టర్ కే గోపి నాయక్, డాక్టర్ ఆర్ నాగరాజు మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఎస్‌టిఈ ఏపీ సాంకేతిక మైలురాయి

విశాలాంధ్ర - జేఎన్టియుఏ: ఐఎస్‌టిఈ ఏపీ సాంకేతిక విద్య ప్రమాణాలు, ఉపాధి కల్పనలో మైలురాయి అని నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ డాక్టర్ పొట్లూరి రవీంద్ర బాబు,సెక్రటరీ ప్రొఫెసర్ బి.ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మిట్స్ కళాశాలలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఆంధ్ర ప్రదేశ్ స్టూడెంట్ చాప్టర్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రొఫెసర్ బి.ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక విద్య యొక్క ప్రాముఖ్యతను, భావితరాలు ఇంజనీర్లు,సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐ ఎస్ టీ ఈ పాత్ర స్ఫూర్తిదాయకమని, విద్యార్థులకు వారి జ్ఞానం, నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. టెక్నికల్ వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, శిక్షణా సెషన్‌లలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు ఇంజనీరింగ్ , టెక్నాలజీ రంగాల్లోని తాజా పోకడలు , సాంకేతికతలపై అప్‌డేట్‌గా ఉండగలరు అని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ఐ ఎస్ టి ఈ సభ్యులుకు జర్నల్‌లు, ప్రచురణలు , ప్రత్యేకమైన వెబ్‌నార్లతో సహా విద్యార్థులకు సాంకేతికత మరియు ఇంజనీరింగ్ విద్య రంగంలో నిపుణులు, పరిశోధకుల అనుభవాల నుండి నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తాయి అని అన్నారు. జాతీయ-స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాలు, ఆవిష్కరణ మరియు పరిశోధనలను ప్రోత్సహించడం మొదలైన ఎన్నో ప్రయోజనాలు ఐ ఎస్ టి ఈ స్టూడెంట్ కు ఉంటాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఐ ఎస్ టి ఈ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీ దివ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయితీ దాణా పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహల్: బొమ్మనహల్ మండలం లోని వివిధ గ్రామాల రైతులకు పశువైద్యాధికారి వెంకటరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, తెదేపా నాయకులు బుధవారం బొమ్మనహళ్ళలోరాయితీ దాణాను రైతు లకు పంపిణీ చేశారు. రాయితీతో ప్రభుత్వమందించే దానాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో. తెదేపా నాయకులు, పశువైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

కురుబ నాగరాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కణేకల్లు: కణేకల్ పట్టణంలో బుధవారం రోజున ప్రభుత్వ అస్పత్రి సభ్యులు కురుబ నాగరాజు జన్మదిన వేడుకలు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మధ్యలో కురుభ నాగరాజు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను స్థానిక టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - పెనుకొండ : భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవము పురస్కరించుకొని బుధవారం పెనుకొండ మున్సిపాలిటీ అధికారులు, సచివాలయం అధికారులు ,ఎన్డీఏ కూటమి నాయకులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం హర్ ఘర్ తిరంగా - ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేయాలని ప్రజలలో అవగాహన కల్పించి, ప్రజల్లో జాతీయభావాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఈ బైక్ ర్యాలీ గాంధీ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్, ట్యాంక్ సర్కిల్, మీదుగా ఆర్‌టిసి బస్ స్టాండ్ అనంతరం మెయిన్ బజార్ గుండా గాంధీ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతా జై, వందేమాతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్, మునిసిపల్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, సచివాలయం అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు నగర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సాగు చేస్తున్న భూములు పట్టాలు ఇప్పించండి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్‌కు బుధవారం సోమందేపల్లి మండలం తుంగోడు గ్రామానికి సంబంధించిన మరియు చిన్న బాబయ్య పల్లి, కుగిట మానిపల్లి, కొనతట్టపల్లి, వెలిదడకల, గ్రామాల నుంచి వచ్చిన రైతులు ఆర్డీవో కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ మేము గత 25 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటూ జీవనం గడుపుతు న్నామని ఆ భూముల వలన మేము జీవనం సాగిస్తున్నామని వాటికి మా పేరు మీద సాగు పరిమిషన్ ఉందని దానికి సంబంధించిన 1బి పట్టాలు పంపిణీ చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. తుంగోడు గ్రామ పొలం నందు సర్వేనెంబర్ 28 నందు చాలామంది రైతులు దాదాపుగా 200 మంది రైతులు గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటుండగా వాటికి పట్టాల మంజూ రు చేయాలని సోమందేపల్లి తాసిల్దార్‌కి, జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాలు ఇవ్వగా మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పి ంచామని వాటిని ఆర్డిఓకి ఇచ్చి సమస్య పరిష్కరిం చడానికి కృషి చేయాలనిపై అధికారులు తెలిపా రని వాటి మీద మీరు వెంటనే చర్యలు తీసుకొని భూములన్నిటిని రైతుల సాగులో ఉన్నవారు ప్రకారము సర్వే నిర్వహించారని కనుక ఆర్డిఓ మా గ్రామానికి విచ్చేసి రైతులతో కలిసి గ్రామ సభ ఏర్పాటు చేసి సాగు చేసుకుంటున్నా వారికి పట్టాల మంజూరు చేయాలని సవినయంగా తెలియజేశారు. ఆర్డిఓ ఆనందరావు మాట్లాడుతూ సమస్య తెలుసుకొని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తాననిపై అధికారులతో సమస్యపై చర్చించి తగిన చర్యలు తీసుకుంటా మని భాధితులకు తెలిపారు. బాధితులు మాట్లాడుతూ ఆ భూములు మాకు చెందకుంటే అనేక ఇబ్బందులకు గురవుతామని మా కుటుంబాలు రోడ్డు పాలవుతాయని కావున మా మీద దయ ఉంచి మాకు పూర్తి హక్కులు కల్పించాలని కోరారు. అనేకమంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ యొక్క ఆవేదనను తెలియజేశారు.

పకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఏవో ఆంజనేయులు అధ్యక్షతన తాడిపత్రి డివిజన్లోని ఆర్ఎస్కె సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏడిఏ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ అండ్ ఐఓ డీపీఎం లక్ష్మనాయక్ ఆదేశాల ప్రకారం తాడపత్రి డివిజన్లో ఆర్ఎస్కె సిబ్బంది ఏటీఎం, ఏ గ్రేడ్, పిఎండిఎస్ పంటల విత్తనాలైన అపరాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, నూనె గింజలు, అనుములు, కందులు, అలసంద విత్తనాల పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ఘనజీవామృతం, ద్రవజీవామృతం, ఘనజీవామృతం 200 కిలోల పచ్చి పేడ, ఆవు మూత్రం, బెల్లం శెనగపిండి పుట్ట మట్టి కలిపి ముద్దల చేసి పకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని ఆర్ఎస్కే సిబ్బందికి తెలియజెప్పారు. అవగాహన ఈ కార్యక్రమంలో ఏవోలు మహిత కిరణ్, చెన్న వీరస్వామి, కాత్యాయని, మధు కుమార్ హెచ్ఓ నెట్టికంటయ్య, టీఓటి మాధవి, దేవి దేవేంద్రనాయుడు, నారాయణస్వామి బాబయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి, రెడ్డి రమేష్, వెంకటరాముడు, ఏపీసీయన్ అఫ్ కేడర్స్ ఎన్ఎఫ్ఐలు ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొన్నారు.

మన జెండా మన గర్వం మన ఐక్యత

విశాలాంధ్ర-ధర్మవరం: మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా కొనసాగు తున్నది. అదే ఉత్సాహంతో, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో, అధ్యక్షతన ధర్మవరం పట్టణంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ నుండి గాంధీ బొమ్మ వరకు జాతీయ పతాకాలను ఊపుతూ, దేశభక్తి నినాదాలతో, విద్యార్థులు, యువకులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్న ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ మన దేశం ఆజాది కా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్న ఈ చారిత్రాత్మక తరుణంలో, జాతీయ పతాకం త్రివర్ణ ధ్వజాన్ని గౌరవంగా ఎగరవేయడం ద్వారా దేశభక్తి, జాతీయ ఐక్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకో వాలన్నారు. ప్రతి ఇంటిపైన జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ద్వారా మన దేశ గౌరవం, ఐక్యత, దేశభక్తి ప్రతిఫలించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి డోల రాజారెడ్డి, హర్ ఘర్ తిరంగా జిల్లా సహా ప్రముఖ్ రామ్మోహన్, ప్రభుత్వ కే హెచ్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాసవి, సత్య కృప, సీతారామయ్య, పద్మావతి ఉమెన్స్ డిగ్రీ కళాశాల, వివేకానంద డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, బిజెపి నాయకులు అంబటి సతీష్, శ్యామ రావు, గిర్రాజు నగేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, కేసీ చంద్రమౌళి, పోతుకుంట రాజు, చిన్న లింగమయ్య, శివశంకర్, తులసీదాస్, మహాలక్ష్మి, రాధమ్మ, జగ్గా నాగరత్నమ్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వైయస్ జగన్ కలిసిన కార్యకర్తలు



విశాలాంధ్ర-కణేకల్లు: తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో వైస్సార్సీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మార్యదపూ ర్వకంగా కలసిన కార్యకర్తలు,కనేకల్ మండలం తుమ్మిగనూరు గ్రామ పంచాయతీ వైస్సార్సీపీ నేత ఫణీంద్ర గౌడ్, సొల్లాపురం భాస్కర్ రెడ్డి, అనకనాల్ రామాంజి అనిల్ కుమార్ అంబాపురం భాస్కర్, గోపులా పురం ప్రకాష్, తుంబిగనూరు అంగడి నాగరాజ వైఎస్ఆర్సిపి నాయ కులు తదితరులు కలిసి వైయస్ జగన్ ను కలిసి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలు ఇచ్చి సత్కరించారు. అనంతరం వైఎస్ఆర్ పార్టీ గురించి సంభాషించి రానున్న ఎన్నికల్లో అందరూ కలిసి వైఎస్ఆర్ పార్టీని గెలిపించాలని జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండలంలోని కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో బుధవారం తహసి ల్దార్ ప్రతాపరెడ్డి, చేతులు మీదుగా మొక్కలు నాటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాంపౌండు బయట ఖాళీ స్థలంలో సామాజికవేత్త ధ్రువ నారాయణ సొంత ఖర్చులతో కంచె ఏర్పాటు చేశారు.నాటిన మొక్కలు కాపాడడానికి కంచె ఏర్పాటు చేసిన సామాజికవేత్త ధ్రువ నారాయణను తహసిల్దార్, ఆసుపత్రి సిబ్బంది ప్రజలు అభినందించారు. వైద్యులు పరమేష్, సాయి సుమంత్ రెడ్డి, ఆర్ఐ కిష్టప్ప, వీఆర్వో దామోదర్ నాయుడు, సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, హెల్త్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్



విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ మండల పరిధిలోని కియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజేష్ పర్యవేక్షణలో మంగళ వారం దుద్దేబండ క్రాస్ వద్ద అనుమానంతో తిరుగుతుండగా ఓబన్న గారి వినోద్ కుమార్ 30 సంవత్సరాలు తండ్రి వెంకటరాముడు లేట్ మునిమడుగు గ్రామం అనే అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా అతను అనేకచోట్ల దొంగతనాలకు పాల్పడినట్లు సుమారు 31 మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడంతో మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని విచారించగా అతను అనేకచోట్ల సెల్ ఫోన్లు డ్రిప్పు వైర్లు దొంగతనాలు చేసినట్లు అనంతపురం ధర్మవరం రైల్వే పోలీస్ స్టేషన్లో కొత్తచెరువు పోలీస్ స్టేషన్ నందు పలు దొంగతనాలు చేసినట్లు కేసులు కలవని తెలిసింది వినోద్ కుమార్ తాగుడకు బానిసై జల్సా లకు అలవాటు పడి అనంతపురం నందు ఎనిమిది కదిరి నందు 6 కర్ణాటక రాష్ట్రం పావగడ నందు 5 కర్నూలు జిల్లా డోన్ నందు మూడు తిరుపతి నందు 3 ధర్మవరం నందు రెండు కళ్యాణ్ దుర్గం నందు 1 పాకాల నందు 1 రోద్దం నందు 1 ముదిగుబ్బ నందు 1 మొత్తం 31 మోటార్ సైకిళ్ళు వివిధ చోట్ల దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడం జరిగిందని ఈ మోటార్ సైకిల్ విలువ 18 లక్షల 60 ,000 ఉంటుందని డిఎస్పి నర్సింగప్ప పాత్రికేయుల సమావేశంలో తెలియజేశారు. ఇతని మీద అనంతపురం వన్ టౌన్ టూ టౌన్ 3 టౌన్ ఫోర్త్ టౌన్ నందు ముదిగుబ్బ కదిరి రోద్దం పోలీస్ స్టేషన్లలో కేసుల నమోదు అని తెలిపారు. ఇతని మీద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు డిఎస్పి నర్సింగప్ప తెలిపారు, ఈ కేసులు చేదించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవన్, ఎస్సై రాజేష్ కానిస్టేబుల్ నాగరాజు, మారుతి, అభినందించారు.ఈ కార్యక్రమంలో సిఐ రాఘవన్ ,ఎస్ఐ వెంకటేశ్వర్లు, రోద్దం ఎస్సై నరేంద్ర, ట్రైనీ ఎస్సై భువనేశ్వరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

విశాలాంధ్ర - అగళి : స్థానిక కె జి గుప్తా కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని ఎలా నిర్మించాలన్నా అంశంపై ఎస్ ఐ వీరేష్ అవగాహన కల్పించారు. ఈ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని ఇదే ఒరవడి ని కొనసాగించాలని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం భవిష్యత్ తరాలకు పునాదులైన విద్యార్థులు కూడా చేయూతనివ్వాలి. కావున గ్రామీణ ప్రదేశాలలో ఎవరైనా మాదక ద్రవ్యాలను సేవిస్తున్న పొగాకు గంజాయి లాంటివి పండిస్తున్న మాకు తెలియజేయల న్నారు. మాకు తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మీకు ఎలాంటి ఇబ్బంది ఉండదు కావున ముఖ్యంగా విద్యార్థులు ఈ మధ్యకా లంలో మాధక ద్రవ్యాలను సేవిస్తూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మీ భవిష్యత్తు బాగుండాలి అంటే ఇలాంటి వాటికి దూరంగా ఉంటూ చెడు వ్యసనాలు ఉన్నటువంటి వాళ్ళతో స్నేహం మానివేసి మీ భవిష్యత్తు కోసం బాగా చదువుకోవాలని తెలిపారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రఘురామ్ విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-కణేకల్లు: ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షరీఫ్ ప్రజలకు సీజనల్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు, జాగ్రత్తలు గురించి విస్తృతంగా వివరించారు. శుభ్రతను నిర్లక్ష్యం చేస్తే టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీటిని ఎక్కువ రోజులు అలాగే ఉంచకూడదని, దోమల పెరుగుదలకు కారణమయ్యే నీటి నిల్వలు తొలగించాలని సూచించారు. అదేవిధంగా శరీర రోగనిరోధక శక్తిని పెంచేలా సరైన, సురక్షితమైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యులు తెలిపారు. పరిశుభ్రత పాటించడం, సమయానికి వ్యాధి లక్షణాలను గుర్తించి వైద్యులను సంప్రదించడం ద్వారా ఆరోగ్య సమస్యలను ముందుగానే నివారించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు షరీఫ్, నిరీష, హర్షవర్ధన్, స్టాఫ్ నర్స్ పార్వతి, ధనలక్ష్మి, అన్నపూర్ణ, ఫార్మసీ ఆఫీసర్ కాశిర్‌తో పాటు ఇతర ఆసుపత్రి సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అనంతకు రానున్న వైయస్ జగన్

విశాలాంధ్ర-కణేకల్లు : గురువారం రోజున ఉరుకొండలో జరిగే పెళ్లికి రానున్న వైయస్ జగన్ వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా పర్యటన షెడ్యూల్ ఖరారు అయిందని అలాగే ఉదయం తాడేపల్లి నుంచి గురువారం ఉదయం 9: 45 నిమిషాలకు హెలికాప్టర్లో బయలుదేరి ఉదయం 11:30 గంటలకు అనంతపురంకు చేరుకుంటారని అక్కడి నుండి రోడ్డు మార్గం లో ఇంద్ర ప్రస్త జిఎంఆర్ గ్రౌండ్స్ కు చేరుకొని అక్కడ నుంచి ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు వివాహానికి హాజరవుతారని నూతన వదలను ఆశీర్వదించి అనంతరం పార్టీ కార్యకర్తలతో కొద్దిసేపు పార్టీ గురించి సంభాషించి తిరిగి బెంగళూరుకి వెళతారని కనేకల్ మండల కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమం చంద్రన్నతోనే సాధ్యం

విశాలాంధ్ర-కూడేరు: నియోజకవర్గం నాయి బ్రాహ్మణ సాధికారత కమిటీ సభ్యుడు తెలుగు దేశం పార్టీ నాయకుడు నాగరాజు మాట్లాడు తూ ఆంధ్ర ప్రదేశ్ ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ పై హర్షం వ్యక్తం చేశారు. కూడేరు మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద నాగరాజు హెయిర్ సెలూన్ షాప్ యందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చిత్రపటానికి నాయిబ్రా హ్మణ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. నాయీబ్రాహ్మణులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని విలేకరుల సమావేశంలో ఆయన హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం బొమ్మనహాళ్ యువజన సంఘం నాయకులు నవీన్, ఉపాధ్యాయులు రవి చక్రవర్తి దాతల సహకారంతో క్రీడా దుస్తులు, మైకు సెట్ పంపిణీ చేసిన్నట్లు ఎంఈఓ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంచాలనే ఉద్దేశంతో క్రీడా దుస్తులను బొమ్మనహాళ్ యువజన సంఘం నాయకులు నవీన్ అందించడం అభినందనీయమన్నారు. అలాగే పాఠశాలలో పనిచేసే ఫిజిక్స్ ఉపాధ్యాయుడు రూ.12,500 విలువ చేసే మైక్ సేట్ను అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, పీడీ భోగేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు తీర్చడానికి పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-ఉరవకొండ : రైతుల సమస్యలు తీర్చడానికే 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని చేపట్టినట్లు మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వెలిగొండ గ్రామంలో పంట పొలాలను పరిశీలించి ఈ క్రాప్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు ఈ క్రాప్, ఇన్సూరెన్స్, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలపై అవగాహన కల్పించారు. పంటలు బీమా ప్రీమియం చెల్లించడానికి ఈ నెల 14 వరకు గడువు ఉందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ, హర్ ఘర్ తిరంగాపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ: ఇంటింటికి చెత్త సేకరణ అలాగే హర్ ఘర్ తిరంగా పై ఉరవకొండ పట్టణంలో బుధవారం గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఇంటింటికి చెత్త సేకరణ చేపడుతూనే స్వతంత్ర దినోత్సవం, సమరయోధుల త్యాగనిరతిపై ప్రజలకు అవగాహన కల్పించారు. జాతీయ జెండాను ప్రతి ఒక్కరు గౌరవించాలని ఎక్కడపడితే అక్కడ వేయరాదని గౌస్ సాహెబ్ తెలిపారు. ఆగస్టు 15వ తేదీ స్వతంత్ర దినోత్సవాన్ని పండగ వాతావరణం లో జరపాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

వైసీపీ యువనేత ప్రణయ్ రెడ్డి వివాహానికి తరలిరండి

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం పట్టణంలో నేడు గురువారం జరగనున్న పార్టీ రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డి వివాహానికి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి రావాలని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం ఆ పార్టీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం పట్టణంలో జిఎంఆర్ గ్రౌండ్స్ శ్రీనగర్ కాలనీలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు పార్టీ రాష్ట్ర యువనేత ప్రణయ్ రెడ్డి వివాహం జరుగునున్నదని ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా హాజరవుతున్నారని నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించాలని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీపీ వెలుగొండ నర్సింలు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రి స్వామి, మాజీ జడ్పిటిసి సభ్యులు తిప్పయ్య, పార్టీ నాయకులు బసవరాజు, గోవిందు, వేమన్న, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.